# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16

శనివారం 24 ఫిబ్రవరి 2018

ఆంధ్రజ్యోతి Sat, 24 February 2018
epaper.andhrajyothy.com//c/26531297


## 26న ఏపీ ఎంసెట్ నోటిఫికేషన్ విడుదల

**జేఎన్టీయుకే, ఫిబ్రవరి 23:** రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 22 నుంచి 26 వరకు నిర్వహించనున్న ఇంజనీరింగ్, అగ్రికల్చర్‌కు సంబంధించిన ఏపీ ఎంసెట్-2018 నోటిఫికేషన్‌ను ఈనెల 26న సోమవారం విడుదల చేయనున్నారని కన్వీనర్, ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఎంసెట్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.


ఆంధ్రజ్యోతి Sat, 24 February 2018
epaper.andhrajyothy.com//c/26531468


## సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా ఆమోదం

**జేఎన్టీయుకే, ఫిబ్రవరి 23:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు బీఎస్‌ఎన్ మూర్తి, బి. లక్ష్మి శిరీష సిద్ధాంత వ్యాసాలను పీహెచ్‌డీలుగా గుర్తించి జేఎన్టీయూ ఆమోద ముద్ర వేసినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు మూర్తికి గణితంలోను, శిరీషకు ఈసీఈ విభాగంలోను లభించిందన్నారు. మూర్తి ప్రస్తుతం సూరంపాలెంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలోను, శిరీష విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోను అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నారన్నారు.


ఆంధ్రజ్యోతి Sat, 24 February 2018
epaper.andhrajyothy.com//c/26531580


# టెక్‌ఫెస్టివల్!

- నేటినుంచి రెండురోజులపాటు జాతీయస్థాయి సింపోజియం
- జేఎన్టీయూకేలో టెక్‌ఫెస్ట్ 2కే18
- ఈఈఈ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో విద్యార్థుల పేపర్ ప్రజెంటేషన్‌లు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాలు

**జేఎన్టీయూకే, ఫిబ్రవరి 23:** కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో శని, ఆదివారాల్లో రెండురోజులపాటు ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్, ఈసీఈ విభాగాల ఆధ్వర్యంలో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్ 2కే18ను నిర్వహించనున్నారు. సివిల్ ఇంజనీరింగ్ ఫెస్ట్‌ను సౌధ-18, ఈఈఈ ఫెస్ట్‌ను ఎన్‌కర్సో 18, ఈసీఈ ఫెస్ట్‌ను ఎస్పార్క్స్-18గా వ్యవహరిస్తున్నారు. ఈఈఈ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఫెస్ట్‌లో విద్యార్థులు పేపర్ ప్రజంటేషన్‌లు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు, క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు.



క్లోవర్ లీఫ్ మోడల్ రోడ్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్న విద్యార్థులు

### కార్యక్రమాలు ఇలా జరుగుతాయి..

- సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఫెస్ట్‌లో విద్యార్థులు మోడల్ మేకింగ్, పేపర్ ప్రజంటేషన్స్, మోడల్ ఎగ్జిబిషన్, మూవీమేకింగ్, సౌధ కాన్ఫరెన్షియా, వర్క్‌షాప్‌లు నిర్వహించబోతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లో పోలవరం ప్రాజెక్ట్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కె.బాలకృష్ణమూర్తి అతిథి ప్రసంగం ఇవ్వనున్నారు.
- ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఫెస్ట్‌లో విద్యార్థులు క్లౌడ్ రోబోటిక్స్, లెర్నెక్స్, గో సోలార్, పీసీబీ డిజైన్, క్వాడ్‌బాట్, సిక్త్‌సెన్స్ రోబోటిక్స్, మొబైల్ మేకింగ్, సర్క్యూట్రిక్స్ ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఫెస్ట్‌లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిధులు వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు హాజరుకానున్నారు.
- శనివారం ఉదయం మూడు ఫెస్ట్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈఈఈ విభాగం ఫెస్ట్‌కు కన్వీనర్‌గా డాక్టర్ మురళీమోహన్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా డాక్టర్ మూర్తి, డాక్టర్ వెంకటరెడ్డి వ్యవహరించనున్నారు. స్టూడెంట్ కోఆర్డినేటర్లుగా శ్యామ్‌సుందర్, చక్రపాణి, ధరణి, ఈశ్వర్, తరుణ్ వ్యవహరిస్తున్నారు. ఈసీఈ విభాగం కన్వీనర్‌గా ప్రొఫెసర్ పద్మప్రియ, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా డాక్టర్ రమాదేవి, రజిని, విద్యార్థుల సమన్వయకర్తలుగా కార్తిక్, వివేక్, నిఖిల్, లలిత్‌రాజ్ వ్యవహరిస్తున్నారు. సివిల్ ఇంజనీరింగ్ ఫెస్ట్ కన్వీనర్‌గా డాక్టర్ స్వరూపారాణి ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లుగా సమీమ్ భాను, షైనర్‌బాబు, విద్యార్థుల సమన్వయకర్తలుగా మణికంఠ, ప్రేమ్‌కుమార్, కోమల్, పూజిత, భావన వ్యవహరించనున్నారు.




సివిల్ ఇంజనీరింగ్ భవనం

### పరిజ్ఞానాన్ని ఒకరితో ఒకరు పంచుకోవచ్చు



విద్యార్థులు ఫెస్ట్‌ల్లో పాల్గొనడం ద్వారా తమ పరిజ్ఞానాన్ని ఒకరితో ఒకరు పంచుకోవచ్చు. తరగతిలో నేర్చుకున్న అంశాలను ప్రాక్టికల్‌గా చూడడం ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుంది. వర్క్‌షాప్‌ల్లో అతిథులు తమ ప్రసంగంలో చెప్పే అంశాలు విద్యార్థులకు ఉపయోగపడతాయి.

-డాక్టర్ స్వరూపారాణి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి

### వర్క్‌షాప్‌ల ద్వారా ఆధునిక సాంకేతికత



ఫెస్ట్‌ల్లో నిర్వహించే వర్క్‌షాప్‌ల ద్వారా నేటి ఆధునిక సాంకేతికత విద్యార్థులకు తెలుస్తుంది. మా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఆరు వర్క్‌షాప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. ఈసీఈ ఫెస్ట్‌లో మూడు వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

-ఎన్.కార్తీక్, ఈసీఈ విభాగ విద్యార్థుల సమన్వయకర్త

● క్యాంపస్ కబుర్లు


ఆంధ్రజ్యోతి Sat, 24 February 2018
epaper.andhrajyothy.com//c/26531540